నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 20 సెప్టెంబరు 2024 | పేజీలు 8

# డిమాండ్ తగ్గట్టు ఇసుకను సరఫరా చేస్తున్నాం

- జిల్లాలో ఇసుక నిర్వహణ వ్యవస్థను సీఎంకి వివరించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో ఇసుక నిర్వహణ వ్యవస్థ గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వివరించారు. అమరావతి నుండి ఏపీ శాండ్ మేనేజ్మెంట్ పోర్టల్‌ను ప్రారంభించిన సందర్భంగా ఇసుక నిర్వహణ వ్యవస్థపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడుకి జిల్లాలో నిర్వహిస్తున్న ఇసుక పంపిణీ వ్యవస్థ గురించి పై జిల్లా కలెక్టర్ వివరించారు. కర్నూలు జిల్లాలో 5 డీసిల్టింగ్ పాయింట్స్ మిగతా 2లో



వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎంకు వివరాలు వివరిస్తున్న కలెక్టర్

### ఏపికి తిరిగి ఊపిరిపోసిన

# కూటమి పాలన

- సంక్షోభంలోనూ సంక్షేమం సాధించి అభివృద్ధికి రెక్కలు
- ఐదేళ్ళ వైసీపీ అరాచకం..రూ.5 కే కడుపు నింపే స్థాయికి
- వంద రోజుల్లో చేసిన సంక్షేమాలను ప్రజలకు వివరిస్తాం
- ఈ నెల 20 నుంచి ఇంటింటికి వెళ్లి ప్రజలకు కలుస్తాం



మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండి. ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎన్‌డిఏ అధికారంలోకి వచ్చి వంద రోజులు అవుతున్న సందర్భంగా ఈ నెల 20వ తేదీ నుంచి ఇది మంచి ప్రభుత్వం నినాదంతో మంత్రులు, ఎమ్మెల్యేలు 6 రోజులపాటు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుస్తామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈసందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చంద్రబాబు సారథ్యంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం తొలి వంద రోజుల్లో అమలు చేసిన సంక్షేమ పథకాన్ని చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఆరు ముఖ్యమైన అంశాలతో కరపత్రాన్ని రూపొందించారని, ప్రభుత్వం లోగోతోనే కరపత్రాన్ని సిద్ధం చేశారన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమం సాధించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వమని ప్రజల చేత పిలిపించుకుంటుంది కూటమి ప్రభుత్వమన్నారు. 16,437 పోస్టుల భర్తీకి డిఎస్సీ ప్రకటించడం ద్వారా నిరుద్యోగ యువతకు అండ అన్నారు. పెన్షన్ మొత్తం ఒకేసారి రూ. 1000కి పెంచి రూ.4 వేలు చేయడంతోపాటు ఎన్‌డిఏ అధికారంలోకి వచ్చిన మొదటి నెలలో ఒక్కొక్కరికి రూ. 7 వేలు అందజేశామన్నారు. ఒకేరోజు రూ. 65.18 లక్షల మందికి ఇంటింటికి వెళ్లి రూ. 4.408 కోట్లు పంపిణీ చేశామని దేశ చరిత్రలోనే ఇది తిరుగులేని సంక్షేమ చరిత్ర అన్నారు. ప్రతి నెల 1వ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు బకాయిలు రూ. 1,674.47 కోట్లు అందించి అన్నదాతను ఆదుకున్నామన్నారు. స్థానిక సంస్థలకు రూ. 1,450 కోట్లతో పంచాయతీలకు ప్రాణం పోశామన్నారు. పేదలకు పూటకు రూ. 5కే ఆకలి తీర్చే వంద అన్న క్యాంటిన్లు ప్రారంభించామన్నారు. మిగతా 2లో

### కర్నూలు నుండి విజయవాడకు

# రైలు సౌకర్యం కల్పించండి

- రైల్వేశాఖ సహాయ మంత్రి వి.సోమణ్ణను కోరిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్



రైల్వేశాఖ సహాయ మంత్రి వి.సోమణ్ణను కలిసిన మంత్రి భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలు సిటీ నుండి విజయవాడ జంక్షన్ వరకు రైలు సౌకర్యం కల్పించాలని రైల్వే శాఖ సహాయ మంత్రి వి. సోమణ్ణను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి సోమణ్ణను రాష్ట్ర మంత్రి టి.జి భరత్ కలిసి రైల్వే సమస్యలపై వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర రాజధాని అమరావతికి రైల్ నెట్ వర్క్ సహా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. ఇదే సమయంలో కర్నూలు నుండి రాజధాని అమరావతికి ప్రత్యక్ష రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని మిగతా 2లో

# భూ..మాయ..



ఆ మాయగాళ్ల కళ్లు రూ.కోట్లు పలికే ఆ భూములపై పడ్డాయి. అవినీతికి రుచి మరిగిన కొందరు రెవిన్యూ అధికారుల సహాకారం వారికి బాగా ఉపయోగపడ్డాయి. అంతే ఇక ఖాళీ జాగా కనిపించకుండా కబ్జా చేసేశారు. దొంగలు దొంగలు కలిసి ఊళ్లను పంచుకున్నట్లు తాజా,మాజీలు ఒక్కటై రిజిస్ట్రేషన్ల పర్వం కొనసాగించారు. కోర్టు ఆదేశాలను పెడచెవిన పెట్టారు. బాధితులను నోరు మెదపకుండా చేశారు. ఆదోని పట్టణంలో రూ.కోట్లు పలికే మలేకార్ వంశీకుల భూముల మాయమైన వైనంపై సూర్య ప్రత్యేక కథనం..

- మలేకర్ భూముల కుంభకోణం
- రూ.కోట్ల భూ కుంభకోణం..
- కోర్టు ఆదేశాలు ధిక్కారం
- ఆగని రిజిస్ట్రేషన్ల పర్వం
- ఆదోని తాజా, మాజీల హస్తం

**ఆదోని, మేజర్ న్యూస్ :** వ్యాపార రంగంలో రెండవ ముంబాయిగా ఆదోనికి పేరుఉంది. అందులో సింహాభాగ వ్యాపారం మలేకార్ వంశీయులది. మిగతా 2లో

### సంజయ్ గైక్వాడ్

# నోటి దురుసు తగ్గించుకోవాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పి. మురళీకృష్ణ



కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కర్నూల్ క్రైమ్ మెజర్ న్యూస్ :** శివసేన పార్టీ ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ మరియు బిజెపి నాయకులు నోటి దురుసుతగ్గించుకోవాలని రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి.మురళీకృష్ణ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్త నిరసనల్లో భాగంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ మిగతా 2లో

### దళిత గోవిందమ్మకు

# న్యాయం చేయాలి

- జిల్లా కలెక్టర్,ఎస్పీలు పరామర్శించాలి
- దళిత సంఘాలు డిమాండ్
- కలెక్టరేట్ ముట్టడి..రోడ్డుపై బైఠాయింపు



కర్నూలు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్న సంఘాల నాయకులు

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు, పెద్ద కడుబూరు మండలం, కలుకుంట గ్రామానికి చెందిన దళిత మహిళా గోవిందమ్మపై దాడికి పాల్పడిన ఘటనలో నిజనిర్ధారణ జరపాలని, దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో మిగతా 2లో

### చంద్రన్న మహత్తర పథకం

# అన్న క్యాంటీన్లను దేశవ్యాప్తం చేయాలి

2లో

### ముఖ్యమంత్రి సహాయ నిధికి

# రూ.2.22 కోట్లు అందజేత

2లో

# సంజయ్ గైక్వాడ్ నోటి దురుసు తగ్గించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఎదురుగా గల మహాత్మ గాంధీ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో డిసిసి నూతన అధ్యక్షులు పి.మురళీకృష్ణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై అనుచిత వాఖ్యలు చేసిన బీజేపీ, శివసేన (షిండేవర్గం) నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అవమానకరంగా బీజేపీ నాయకులు కామెంట్స్ చేస్తున్నారని ఇంత దారుణంగా కామెంట్స్ చేస్తున్న మోడీ, అమిత్ షాలు పట్టించుకోక పోవడం వెనుక కుట్ర దాగి వుందన్న అనుమానం కలుగు తోందన్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీకి దేశంలో ప్రజాదరణ పెరిగిందని ఇది జీర్ణించుకోలేక ఓర్వలేక ఇదంతా వారి డైరెక్షన్ లోనే జరుగుతుందని ఈ దుర్మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. విద్వేష పూరిత మాటలపై వెంటనే చర్యలు తీసుకోవాలని మురళీ కృష్ణ డిమాండ్ చేశారు. ఈ దేశంలో ఎవరు తీవ్రవాదులు..ఏది తీవ్రవాదం..ఈ దేశంలో అట్టడుగు వర్గాల వారు 90 శాతం మంది ఉన్నారని వాళ్లకు అభివృద్ధిలో వాట లేదని రాహుల్ గాంధీ చెప్పడం తీవ్రవాదమా, అందరికీ సమాన అవకాశాలు ఉండాలి అని రాహుల్ గాంధీ చెప్పడం తీవ్రవాదమా? ఏది తీవ్రవాదమో బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ, త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీ అన్ని కులాలను, మతాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని అన్నారు. ఈ దేశంలో ప్రేమను నింపిన నాయకుడు రాహుల్ గాంధీ అని అలాంటి రాహుల్ గాంధీ పేరు ఉచ్చరించే హక్కు బీజేపీకి లేదన్నారు. బీజేపీ అంటే మతతత్వ పార్టీ అని మతాల మధ్య చిచ్చుపెట్టి అందులో చలి కాచుకోవాలని చూస్తున్న బీజేపీ, శివసేన పార్టీలను హెచ్చరిస్తున్నాం. మర్యాదగా రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలని మురళీకృష్ణ డిమాండ్ చేశారు. ముందుగా నాయకులు కార్యకర్తలు బిజెపికి శివసేనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ శివసేన బిజెపి డౌన్ డౌన్ సంజయ్ గైక్వాడ్ రాహుల్ గాంధీకి వెంటనే క్షమాపణ చెప్పాలని నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. అనంతరం కర్నూలు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు సంజయ్ గైక్వాడ్ పైన కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర బాబు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, నియోజకవర్గాల కోఆర్డినేటర్లు ఏం కాశీం వలి, జీ రమేష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, పీజీ నరసింహులు యాదవ్, దామోదరం రాధాకృష్ణ, ఎన్సీ బజారన్న, రియాజుద్దీన్, ముర్షిద్ పీర్ ఖాద్రి, షేక్ ఖాజా హుస్సేన్, అనంత రత్నం, ఈ లాజరస్, సయ్యద్ నవీద్, మారుతి రావు, సాయినాథ్, శ్రీనీద్ డబ్ల్యూ సత్యరాజు, బి సుబ్రహ్మణ్యం, అబ్దుల్ హై, తిప్పయ్య నాయుడు, రజాక్ వలి, జాన్ సదానందం, సాంబశివుడు, పశుపల ప్రతాపరెడ్డి, ఐఎన్టియుసి ప్రతాప్, ఎన్ సుంకన్న, ఎన్ తాండ్రపాడు సాయి, కొంతలపాడు ఈదన్న, ఎల్లప్ప, రమేష్, షాహిద్, భాను, మొదలగు వారు పాల్గొన్నారు.

# దళిత గోవిందమ్మకు న్యాయం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నిరసన కార్యక్రమం చేపట్టారు. సుమారు రెండుగంటలపాటు జరిగిన నిరసనలో భాగంగా ఉద్యమకారులు జిల్లా కలెక్టర్ బయటకు రావాలి అంటూ ప్రధానరోడ్డుపై భైఠాయించారు. దీంతో మూడవ పట్టణ సిఐ.మురళీధర్ రెడ్డి, ఒకటవ పట్టణ సిఐ రామయ్య నాయుడు వారికి సర్దిచెప్పి, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూశారు. అనంతరం జిల్లా కలెక్టర్ చర్చల అనంతరం నిరసన కార్యక్రమం విరమించారు. ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ ఎక్కులు నవీన్ కుమార్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకురాలు బతుకమ్మలు మాట్లాడుతూ దళిత మహిళపై దాడికి పాల్పడం అమానుషమైన చర్య అని అన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకురాలు సుగుణమ్మ, మాల మహానాడు



నాయకులు నరసన్న, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు అనీఫ్, కూలి సంఘం నాయకులు ప్రసాద్, సమాచార హక్కు పరిరక్షణ సంఘం నాయకులు జయన్న, దళిత సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు, గ్రామప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః**

ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలపై ప్రతి నాయకుడు సచివాలయ సిబ్బందితో కలిసి ప్రజలకు వివరించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తెలిపారు. 7రోజులలో ప్రతి ఇంటిని కవర్ చేసి వారి వివరాలను బాట్‌లో నమోదు చేయాలి. ఈ కార్యక్రమంలో పాల్గొని కరపత్రాలు పంపిణీ చేయాలి స్థానిక మంత్రి, ఇంచార్జులు తమ నియోజకవర్గంలోని అన్ని ఏరియాలలో కవర్ అయ్యే విధంగా 7రోజులు తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బీసీ .జనార్ధన్‌రెడ్డి

## నంద్యాల క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి



విద్యార్థులతో కరచాలనం చేస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల క్రీడాకారులు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లాకు, రాష్ట్రానికి పేరు తెచ్చేలా రాణించాలని టీడీ పీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. గురువారం పట్టణంలోని నూనెపల్లె మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ నందు మండల స్థాయి ప్రభుత్వ పాఠశాల క్రీడాకారుల ఎంపిక పోటీలకుఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫిరోజ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యాతోపాటు క్రీడల్లో ప్రావీన్యం సాధించి రాష్ట్ర గర్వించేలా రాణించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు లేని విశాలమైన క్రీడా ప్రాంగణం ప్రభుత్వ పాఠశాలలకు ఉందన్నారు. అనంతరం క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ పిడి, పాఠశాల హెచ్ఎం చలపతి, జనరల్ సెక్రటరీ శివ ప్రసాద్, చలంబాబు, ఖండే శ్యామ్‌సుందర్‌లాల్, సురేష్ చౌదరి, పిఇటిలు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ తగ్గట్టు ఇసుకను సరఫరా చేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా ఇసుక సరఫరా చేయడం జరుగు తోందన్నారు. ఈ డీసిల్టింగ్ పాయింట్ల ద్వారా ప్రతి రోజూ 7500 మెట్రిక్ టన్నుల ఇసుకను ఆన్లైన్ బుకింగ్ ద్వారా రవాణా చేయడానికి వీలుగా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాలకు కలిపి రోజూ 5 వేల మెట్రిక్ టన్నుల వరకు డిమాండ్ ఉందని, డిమాండ్ కు తగ్గట్లుగా ఇసుకను సరఫరా చేస్తున్నా మన్నారు. అమ్మకపు ధర పై జీఎస్టీ తగ్గిన కారణంగా జిల్లాలో ఇసుక ధర రూ.326 ల నుంచి రూ.320 లకు తగ్గించామన్నారు. ఇసుక పంపిణీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయిలో ఒక టోల్ ఫ్రీ నెంబర్, ఇసుక ఫెసిలిటేషన్ సెంటర్, జిల్లా ఇసుక నియంత్రణ టాస్క్ ఫోర్స్, కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు సిసి కెమెరాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద 1.5 కి.మీ నుండి 2 కి.మీ వరకు చూడగలిగే విఆర్ కెమెరాలు ఏర్పాటు చేయగలిగితే మొత్తం ప్రక్రియను చూసే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ అలాంటి కెమెరాలు అందచేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, మైనింగ్ డిడి రాజశేఖర్, డిటిసి శ్రీధర్, డిపిఓ నాగరాజు నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వర రావు, సి.బెలగల్‌తహశీల్దార్‌విజయశ్రీ,సిపిఓహిమ ప్రభాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు నుండి విజయవాడకు రైలు సౌకర్యం కల్పించండి

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. వ్యాపార కార్యకలాపాలతో సహా అధికారిక పనులకు హాజరు కావడానికి అమరావతి చేరుకోవడానికి ఎంతో కష్టంగా ఉందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఓర్వకల్ పారిశ్రామిక కేంద్రం అభివృద్ధి చెందుతోందని వివరించారు. కర్నూలు జిల్లాలో అనేక వ్యాపార కార్యకలాపాలు సాగుతున్నాయని కేంద్ర మంత్రి దృష్టికి మంత్రి టి.జి భరత్ తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ముంబైతో కర్నూలు జిల్లా పారిశ్రామికవేత్తల వ్యాపార కనెక్టివిటీని మెరుగుపరచడానికి, కర్నూలు నుండి ముంబైకి వారంలో ఒకటి లేదా రెండుసార్లు రైలు సౌకర్యం కల్పించాలన్నారు. కర్నూలు టౌన్ నుండి విజయవాడ జంక్షన్ వరకు రోజువారీ రైలు సర్వీసును కల్పించాలని మంత్రి టి.జి భరత్ కోరారు.

## ఏపికి తిరిగి ఊపిరిపోసిన కూటమి పాలన

(మొదటి పేజీ తరువాయి)

ల్యాండ్ టైటిలింగ్‌యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామన్నారు. విజయవాడ నగరం వరదల్లో విలవిలలాడుతున్నప్పుడు చంద్రబాబు 10 రోజుల పాటు బస్సులోనే ఉంటూ నిద్రహారాలు మాని ప్రజలకు సేవ చేశారన్నారు. ఆయన శ్రమ రాష్ట్రం లోపల, బయట అన్ని వర్గాల ప్రశంసలు పొందారని మంత్రి వివరించారు.

# భూ..మాయ..

(మొదటి పేజీ తరువాయి)

పూనే, ముంబై, హైద్రాబాదు, బెంగుళూరు వంటి పెద్ద పెద్ద పట్టణాల్లో వ్యాపారాలు చేస్తూ, బాగా సంపాదిస్తూ, ఆదోనిలో విస్తారంగా భూములు కొనుగోలు చేశారు. వ్యాపార రీత్యా ఆదోనిని వదిలి ఆయా పట్టణాల్లో మలేకార్ వంశీకులు స్థిర పడిపోయారు. ఆ వ్యాపారస్తులు స్థానికంగా లేకపోవడంతో వారి ఆస్తులపై కొందరు కబ్జాదారులు కన్నేశారు. 1994లో ఓ కమ్యూనిటీ ట్రస్టు పేరుతో సొసైటీని స్థాపించారు. సర్వే నెం.260/ఏలో ఉన్న 4.62 ఎకరాల భూమిని సొసైటీ పరిధిలోకి తెచ్చుకున్నారు. ఆదోని డిస్టిక్ మున్సిఫ్‌కోర్టులో సొసైటీ సభ్యులు ఒకరిపై ఒకరు కేసులు వేసుకున్నారు. కొన్నాళ్ల తరువాత రాజీ అయి అందులో కొంత భూమిని అమ్మేసి సొమ్ము చేసుకున్నారు. మిగిలిన కొంత భాగం అలాగే వదిలేశారు. ఆదోని పట్టణ నడిబొడ్డున తిక్కస్వామి దర్గాపై భాగాన ఉండడంతో ఆ ఆస్తులు రూ.కోట్లు పలుకుతున్నాయి. దీంతో రాజకీయ రాబందుల కళ్లు ఆ విలువైన స్థలాలపై పడ్డాయి. తమ అనుచరులు, బంధువులు, స్నేహితులతో కబ్జా చేయించారు. కాసులకు కక్కుర్తి పడే కొందరు రెవిన్యూ అధికారులతో నకిలీ పత్రాలను సృష్టించారు. తాము స్థానికంగా లేకపోవడంతో తమ ఆస్తులు కబ్జాకు గురయ్యాయని గ్రహించిన మాలేకార్ వంశస్థులు కొందరు పూనే నుంచి వచ్చి 2021లో ఆదోని డిస్టిక్ కోర్టును ఆశ్రయించారు. కబ్జా కోరుల నుంచి తమ ఆస్తులను కాపాడాలని న్యాయ స్థానాన్ని కోరారు. మాలేకార్ వంశస్తులు ఆస్తుల కోసం కోర్టు మెట్లు ఎక్కినా లెక్కచేయకుండా రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులను లోబర్చుకొని రిజిస్ట్రేషన్లు చేయించుకొన్నారు. కోర్టు ఆదేశాలను గాలిలోకి వదిలేశారు.

**భూకుంభకోణంలో పెద్దతలలు:** ఆదోని పట్టణంలో జరిగిన భూ కుంభకోణంలో పెద్ద తలలే దర్శనమిస్తు న్నాయి. మలేకార్ ఆస్తుల మాయం వెనుక పేరు మోసిన రాజకీయ నాయకుల, అనుచరుల పేర్లతో రెవిన్యూ రికార్డులు సృష్టించబడ్డాయి. తమ ఆస్తుల కోసం కోర్టుకెళ్లి నెత్తినోరు బాదుకున్నా రాజకీయ దర్పంతో రిజిస్ట్రేషన్లు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ కబ్జాల వెనుక ఓ తాజా, మాజీ రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు రెవిన్యూ రికార్డులే చెబుతున్నాయి. దీంతో తమ ఆస్తులను కాపాడుకోవడానికి మలేకార్ వంశీకులు ఆదోని పట్టణం చేరుకున్నారు. కబ్జాదారుల నుంచి తమ ఆస్తులను దక్కించుకునేందుకు న్యాయ పోరాటంతో పాటు రాజకీయ రాబందుల హస్తం ఉండడంతో వారిని రాజకీయంగానే దెబ్బ కొట్టేందుకు వ్యూహం చేస్తున్నట్లు సమాచారం. దీంతో ఆదోనిలో భూములు మింగిన భూ బకాసూరులు బాగోతం బట్ట బయలు కావడం ఖాయం.

## ఇది మంచి ప్రభుత్వం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** ఇది మంచి ప్రభుత్వమని వందరోజుల పాలన పూర్తయిన సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి సర్వే ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఎంపీడీవో అమానుల్లా తెలిపారు. వేల్పనూరు 20వ తేదీన, బోయరేవుల, గుంతకందాల 21, మోత్కూరు, మాధవరం 23, రేగడగూడూరు 24, వెలుగోడు 25న అబ్దుల్లాపురం 26 ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలన్నారు. ఇంటింటి సర్వేలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల పాలనలో తమ తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

# పరిశుభ్రత వైపు వేసే ప్రతి అడుగు దేశాభివృద్ధికి పునాది



స్వచ్ఛతా హి సేవలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో స్వచ్ఛతా హి సేవ మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్త హాజరయ్యారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ పరిశుభ్రత వైపు వేసే ప్రతి అడుగు దేశాభివృద్ధికి పునాది అని అన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం కోసం ప్రయత్నం చేయాలన్నారు. నేను చెత్తను వేయను ఇతరులను చెత్త వేయనీయను అని ట్రాఫిక్ సీఐ విద్యార్థుల చేత స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. వారంలో కనీసం రెండు గంటలైనా పరిశుభ్రతకు కేటాయించాలని పట్టణాల్లో గ్రామాల్లో స్వచ్ఛభారత మిషన్ సందేశాన్ని ప్రచారం చేయాలన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు యావత్ భారతదేశంలో కార్యక్రమాలు జరుగుతున్నాయని దేశాన్ని గొప్పగా ఉంచడం కోసం చేసే ప్రయత్నంలో భాగమే ఈ స్వచ్ఛతా కార్యక్రమాలన్నారు. పరిశుభ్రమైన పవిత్రమైన దేశంగా మారడానికి మనమందరం ప్రయత్నం చేయాలన్నారు. సమాజం పట్ల దేశం పట్ల పవిత్రమైన భావం ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా పరిశుభ్రతకు ప్రయత్నం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో

## అన్నదానం


షిరిడీ సాయిబాబా ఆలయంలో భక్తులకు అన్నదానం చేయిస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ ఉద్యమనేత, సీనియర్ రాజకీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయగా, సీనియర్ జర్నలిస్టు రమణారెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని జంబులాపరమేశ్వరీ ఆలయం ఎదురుగా ఉన్న శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో సాయిబాబా ఉత్సవ విగ్రహంతో పల్లకీ సేవ, కేక్‌కట్ చేసి భక్తులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్‌రెడ్డి, ఎన్ఎండి సోహేల్, టెలికాం సంస్థ సలహా కమిటీ సభ్యులు విజయకుమార్, శ్రీనివాస్‌యాదవ్, కృష్ణారావు, సంజీవరెడ్డి, శశిశేఖర్‌శర్మ, దేవాలయ వ్యవస్థాపకులు యల్లస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్‌లు లేని వారు బైక్‌లు నడపరాదు


పత్రాలను పరిశీలిస్తున్న ఎస్సై కేశవ

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** వాహనాలను నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగ్గా లైసెన్స్ కలిగి ఉండాలని లేనిచో చర్యలు తప్పవని ఎస్సై కేశవ తెలిపారు. గురువారం బావాపురం గ్రామ సమీపంలో వాహనాలను తనిఖీ చేసి పత్రాలను పరిశీలించారు. లైసెన్స్‌లు, హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధించారు. అనంతరం సాయంత్రం వేళల్లో మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల వద్ద ఉన్న దుకాణాలను తనిఖీ చేశారు. బీడీలు, సిగరేట్లు బహిరంగ ప్రదేశాల్లో దూమపానం చేసినా జరిమానా విధిస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లలకు మోటారు సైకిళ్ళు ఇవ్వరాదన్నారు. తప్పని సరిగ్గా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని కోరారు.

### వంద రోజుల పాలనపై

# నేటి నుండి ప్రజల్లోకి తెలుగుదేశం పార్టీ


ఆలూరు టీడీపీ ఇంచార్జి వీరభద్రగౌడు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన వంద రోజుల పాలనలో సంక్షేమ పథకాలు,అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆలూరు నియోజకవర్గంలో నేటి నుండి గ్రామాల్లో విస్తృత పర్యటనలు చేపడుతున్నట్లు ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడు తెలిపారు.గురువారం వారు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఆయా గ్రామాల్లో వైసిపి చేపడుతున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని మిత్రపక్ష నాయకులు బిజెపి,జనసేనలు కార్యక్రమంలో పాల్గొనాలని వారు తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని అందులో భాగంగా పెన్షన్‌లను పెంచామని, రైతులు తమ భూమి హక్కులు,పాసుబుక్కులపై రాజముద్రతో అందించామని అన్నారు. వరదబాధితులను ఆదుకంటూ వారి నిత్యావసర సరుకులు అందించారని మరో నెలలో ఉచిత గ్యాస్ పథకాన్ని కూడా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.కావున నేడు హాలహర్వి మండల కేంద్రంలో వంద రోజుల పాలనపై కార్యక్రమం ఉంటుందని టిడిపి మండల కన్వీనర్‌లు,నాయకులు,కార్యకర్తలు,ఆయా పదవులు పొందిన నాయకులు,క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొనాలని తెలిపారు.

# క్రైం స్పాట్

## ఎల్.ఎల్.సి కెనాల్‌లో పడి వ్యక్తి గల్లంతు


ఎల్ ఎల్‌సి కెనాల్‌లో గల్లంతైన సోమశేఖర్‌గౌడు

**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** హాలహర్వి మండలంలోని బాపురం గ్రామానికి చెందిన సోమశేఖర్‌గౌడు పొలం పనులకు వెళ్లి తిరిగి గ్రామానికి వస్తూ గ్రామ సమీపంలో ఉన్న ఎల్ఎల్ సి కెనాల్‌లో కాళ్ళు,చేతులు కడుక్కోవడానికి వెళ్లగా కాలుజారి కెనాల్‌లో పడిపోయారు. చుట్టుపక్కల వారు కాపాడడానికి ప్రయత్నించే లోపు కెనాల్‌లో ప్రవాహం అధికంగా ఉండడంతో ఈతరాని సోమశేఖర్‌గౌడు కెనాల్‌లో గల్లంతయ్యారు.విషయం తెలుసుకున్న పోలీసులు అగ్నిమాపక సిబ్బంది సహాయంతో గల్లంతైన వ్యక్తికోసం గాలింపు చేపట్టారు.మృతుడికి భార్య,కుమార్తె ఉన్నారు. మృతుడి ఆచూకి కనిపెట్టి కుటుంబ సభ్యులకు అందించాలని అలాగే మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## కారు ఢీకొని బాలుడు మృతి


మృతి చెందిన బాలుడు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్::** కారు ఢీకొని బాలుడు మృతి చెందిన సంఘటన బనగానపల్లె పట్టణంలో చోటుచేసుకుంది. గురువారంనాడు బనగానపల్లె పట్టణంలోని కొండపేటకు చెందిన అబూబకర్ అనే మూడు సంవత్సరాల బాలుడిని ప్రమాదవశాత్తు కారు ఢీకొనడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బనగానపల్లె పోలీసులు మృతదేహాన్ని పంచనామ నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

### సొంత ఖర్చులతో ఎన్‌జిఒ కాలనీకి వెళ్లే

## రోడ్డుకు మరమ్మత్తులు


కాలనీ రోడ్డును ప్రొక్లైన్‌తో బాగు చేయిస్తున్న దృశ్యం

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు పట్టణంలో ఎన్‌జిఒస్ కాలనీకి వెళ్లేదారి ముళ్లకంపలతో నిండిపోయి బైక్‌లు, మనషులు వెళ్లడానికి కూడా వీలు లేకపోవడంతో పట్టణ అధికారులకు తెలిపినా పట్టించుకోకపోవడంతో కాలనీకి చెందిన ప్రజలు తమ సొంతఖర్చులు వెచ్చించి కాలనీకి వెళ్లే దారిని జెసిబితో బాగుచేయించుకున్నారు. చాలాకాలం నుండి అధికారులకు విన్నవించినా పంచాయతి కార్యదర్శి పట్టించుకున్న పాపానలేదని వారు తెలిపారు.కాలనీలో సమస్యలు పట్టించుకోకుండా అధికారులు నిద్రలో ఉన్నారని ప్రజలు ఆగ్రహం చెందారు.

## వాటర్ షెడ్ నూతన కమిటీ ఎంపిక


నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన హాలహర్విలో వాటర్‌షెడ్ నూతన కమిటీని ఎంపిక చేసినట్లు ప్రాజెక్టు ఆఫీసర్ వలిబేగ్ తెలిపారు.గురువారం హాలహర్విలో సర్పంచ్ మల్లికార్జున ఆధ్వర్యంలో నూతన కమిటిని ఎన్నుకొని వారికి పూలమాలతో సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల ఆశయాలకోసం వారికి అనువుగా ఉన్న వారిని ఎంపిక చేసుకున్నారని గతంలో ఉన్న కమిటిని తొలగించి నూతన కమిటిని ఎంపిక చేసినట్లు తెలిపారు. మండల వాటర్‌షెడ్ కమిటి చైర్మన్‌గా ఈరమ్మ,వైస్ చైర్మన్‌గా మల్లికార్జున,మరో 11 మంది సభ్యులను ఎంపికచేశారు. కార్యక్రమంలో జె.ఈ పురుషోత్తం రెడ్డి, టి.ఓ. గోవిందు, టిడిపి నాయకులు శ్రీధర్, మారుతి, నరసప్ప, రంగమునిలు పాల్గొన్నారు.

### చెంచులు క్షయవ్యాధి భారీనా పడకుండ

# జాగ్రత్తలు పాటించాలి

## –టిబి సూపర్‌వైజర్ రవికుమార్


క్షయవ్యాధిపై చెంచులకు అవగాహన కల్పిస్తున్న రవికుమార్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మద్యం సేవిస్తు సరైన పౌష్టికాహారం తీసుకోక పోవడం వల్ల చెంచులకు టిబి వ్యాధి త్వరగా సోకే ప్రమాదం ఉందని, వ్యాధి భారిన పడకుండా చెంచులు తగిన జాగ్రత్తలు పాటించాలని టిబి సూపర్‌వైజర్ రవికుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పెచ్చెర్వు చెంచు గూడెంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి చెంచులకు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిబి సూపర్‌వైజర్ రవికుమార్ మాట్లాడుతూ చెంచులకు క్షయ, బిసిజి టీకా గురించి అవగాహన కల్పించడంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించడం జరిగిందన్నారు. సమయానికి ఆహారం తీసుకోక పోవడం, తీసుకున్నా సరైన పోషకాహారం తీసుకోక పోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, మద్యం సేవించడం ద్వారా క్షయ వ్యాధి చెంచులకు త్వరగా సోకే ప్రమాదం ఉందన్నారు. సీజనల్ వ్యాధుల భారిన పడకుండా కాచిచల్లార్చిన నీటి తాగాలని, వేడి ఆహార పదార్థాలను తీసుకొంటు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దోమల భారిన పడకుండా దోమతెరలు వాడాలన్నారు. క్షయ, ఇతర వ్యాధులకు సంబంధించిన ఏ లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్సలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మౌనిక, హెల్త్ అసిస్టెంట్ సామక్క, ఆశాకార్యకర్తలు, 104 వైద్య సిబ్బంది, చెంచులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం | 20 సెప్టెంబర్ 2024

## కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే


గాజులపల్లెలో బొజ్జయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని గాజులపల్లె గ్రామంలో అనారోగ్యానికి గురైన బొజ్జయ్య అనే కార్యకర్తను మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పరామర్శించారు. గురువారం సాయంత్రం గ్రామానికి చేరుకొని ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. ఇటీవల కాలంలో తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయన ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా పరామర్శించి ధైర్యాన్నిచ్చారు. వీరి వెంట నాయకులు మధు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానానికి రూ. 25 వేలు విరాళం


మహానంది క్షేత్రంలోని విరాళాల కేంద్రంలో విరాళం అందజేస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో ప్రతినిత్యం భక్తులకు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన మధుసూదన్‌రెడ్డి కుమారుడు సుబ్రమణ్యం కుమార్ రూ. 25 వేలు అందజేశారు. గురువారం ఆలయంలోని విరాళాల కేంద్రంలో గుమాస్త రామ శివకు ఈ మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులు అందించగా, అధికారులు ఆలయ మర్యాదలతో వారిని సత్కరించి బాండ్‌ను అందజేశారు.

## సీఎం సహాయనిధికి రూ.2.50లక్షల చెక్కు అందజేత


సీఎం చంద్రబాబునాయుడుకు చెక్కును అందజేస్తున్న మౌలాలిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**విజయవాడలో వరద బాధితుల సహాయార్థం నంద్యాల పట్టణంలోని శ్రీగురురాఘవేంద్ర , శ్రీగురురాజా ఇంగ్లీష్ మీడియం సంయుక్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 2. 50లక్షల చెక్కును అందజేశారు. విజయవాడలోని సీఎం చంద్రబాబు నాయుడు కార్యాలయంలో విద్యాసంస్థల డైరెక్టర్ మౌలాలిరెడ్డి సీఎం చంద్రబాబు నాయుడును క లిసి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. విజయవాడ వరద బాధితుల సహాయంగా రూ. 2. 50లక్షల చెక్కును అందజేసిన విద్యాసంస్థల డైరెక్టర్ మౌలాలిరెడ్డిని సీఎం ప్రత్యేకంగా అభినందించారు. వరద బాధితుల కోసం బియ్యం పంపిణీ చేయడంపై విద్యాసంస్థల అధినేత డాక్టర్ దస్తగిరిరెడ్డి, డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డిలను అభినందించారు.

## పరిశుభ్రతతో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం

### వెంగళరెడ్డి పేట, కడమల కాల్వ సర్పంచ్ పిలుపు


వెంగళరెడ్డి పేటలో ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచ్ పల్లె నాగమణి, పొదుపు మహిళలు

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :-** గ్రామాలలో పరిశుభ్రత ద్వారానే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని వెంగళ రెడ్డిపేట సర్పంచ్ పల్లె నాగమణి, కడమల కాల్వ సర్పంచ్ మేరి పుష్పాంజలి తెలిపారు. స్వచ్ఛత హీ శివ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలలో పారిశుద్ధ్యం, పరిశుభ్రత, బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో పారిశుధ్య నిర్మూలనకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం సచివాలయం సిబ్బంది , పొదుపు మహిళలు ఉపాధ్యాయులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో పొదుపు సంఘం సీసీ షుకూర్, తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి మండలంలో

## ప్రజావేదిక కార్యక్రమం : ఎంపిడిఓ


ఈఓఆర్డీ నటరాజ్‌కి బుట్టలు అందజేస్తున్న ఎంపిడిఓ గుప్త

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** నేటి నుండి వారం రోజులపాటు మండల వ్యాప్తంగా గ్రామాలలో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బండి ఆత్మకూరు ఎంపీడీవో వాసుదేవ గుప్త తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు వంద రోజులు పూర్తయిన సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల కరపత్రం తోపాటు ప్రతి ఇంటికి స్టిక్కర్లు అంటించే కార్యక్రమం ఉంటుందని తెలిపారు.గ్రామాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజా వేదిక కార్యక్రమంలో అధికారులు పాల్గొంటారని వారితోపాటు పర్యవేక్షక అధికారులను నియమించి నట్లు వారు తెలిపారు. శుక్రవారం పార్నపల్లి, యర్రగుంట్ల, లింగాపురం గ్రామాల్లో ప్రజా వేదిక కార్యక్రమం జరుగుతుందని సచివాల సిబ్బందికి క్లస్టర్ గా విభజించి ప్రతి ఇంటికి ప్రభుత్వ కరపత్రం అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో స్వచ్ఛత, పరిశుభ్రత పాటించేలా స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా బండి ఆత్మకూరు మండల కేంద్రంలో తడి చెత్త ,పొడి చెత్త వేరు చేయడానికి ప్రజలకు బుట్టలను అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ ఈఓఆర్డి నటరాజ్ కి సూచించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సెల్ అధ్యక్షుడు జీకే అల్లా బాబు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని అదేవిధంగా రాయలసీమ పరిరక్షణ కోసం పోరాడుతున్న నాయకుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అనిఅన్నారు. పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముని శివారెడ్డి నారాయణరెడ్డి వందనాలు గుట్టపాడు కృష్ణారెడ్డి బ్రాహ్మణపల్లి మునీశ్వర్ రెడ్డి బోనాలు యాదవ్, ఏ రామకృష్ణ మంజూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో గెలుపు ఓటములు సహజం

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** క్రీడలలో గెలుపోటములు సహజమని ఎంఈఓ ఓంకార్ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు మండల స్థాయి క్రీడలు ఎంఈఓ ఓంకార్ యాదవ్ ఓర్వకల్లు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం ఏర్పడుతుందని అందరూ బాగా ఆడి జిల్లా స్థాయికి వెళ్లాలని అన్నారు. అండర్ 14 బాలుర విభాగం కబడ్డీ మొదటి విజేతగా జిల్లా పరిషత్ హై స్కూల్ హుసేనాపురం రెండో విజేతగా ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ కాల్వబుగ్గ, కోకో మొదటి విజేత ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ కాల్వబుగ్గ, రెండవ విజేత జిల్లా పరిషత్ హై స్కూల్ మీది వేముల, వాలీబాల్ మొదటి విజేత జిల్లా పరిషత్ హై స్కూల్ ఓర్వకల్ రెండో విజేత ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ కాల్వబుగ్గ నిలువగా అండర్ 14 బాలికల విభాగం కబడ్డీ మొదటి విజేత





బాలభారతి పాఠశాల ఓర్వకల్లు,రెండో విజేత జిల్లా పరిషత్ హై స్కూల్ సోమయాజులపల్లి, కోకోలో మొదటి విజేత జిల్లా పరిషత్ హై స్కూల్ సోమయాజులపల్లి రెండవ విజేత జిల్లా పరిషత్ హై స్కూల్ మీది వేముల జట్లు నిలిచాయి. అండర్ 17 బాలుర విభాగంలో వాలీబాల్ విన్నర్స్ ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ కాలబుగ్గ రన్నర్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ నన్నూరు పాఠశాల విద్యార్థులు నిలిచారు. కోకో విభాగంలో విన్నర్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఓర్వకల్లు రన్నర్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ సోమయాజుల పల్లె అండర్ 17 బాలికల విభాగంలో కబడ్డీ మొదటి విజేత జిల్లా పరిషత్ హై స్కూల్ శకునాల రెండవ విజేత జిల్లా పరిషత్ హై స్కూల్ సోమయాజులపల్లి కోకో విభాగంలో మొదటి విజేత జిల్లా పరిషత్ హై స్కూల్ సోమయాజులపల్లి రెండవ విజేత జిల్లా పరిషత్ హై స్కూల్ ఓర్వకల్లు విద్యార్థులు నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే... సంపూర్ణ ఆరోగ్యం



ఎస్‌ఎన్ తాండాలో స్వచ్ఛతా హి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



ప్రభుత్వ డిగ్రీకళాశాలలో స్వచ్ఛతా హి కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమీషనర్, చైర్మన్‌లు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు దూరమై సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, చైర్మన్ మారూఫ్ ఆసియాలు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళశాలలో, ఎస్ఎన్ తాండాలోని ప్రాథమిక పాఠశాలతో పాటు గ్రామంలో స్వచ్ఛతా హి కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మీషనర్, చైర్మన్‌లు మాట్లాడుతూ పట్టణంతో పాటు గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో స్వచ్ఛతా హి కార్యక్రమానికి ప్రభుత్వాలు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు పరిసరా పరిశుభ్రతను పాటిస్తు, బాధ్యతయుతంగా తమ గ్రామంలోని ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించి దాని వల్లే కలిగి లాభాల గురించి వివరించాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత వల్ల పట్టణంతో పాటు గ్రామాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో వాతావరణం పరిశుభ్రంగా ఉండి వ్యాధులు దరిచేరవని, పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. వ్యాధుల భారి నుంచి ప్రజలను కాపాడి మెరుగైన పారిశుద్ధ్య సేవలతో అందంగా తీర్చదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. స్వచ్ఛతా హి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనేందుకు బాధ్యత కలిగి ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఏఇ ఓబులేసు, పట్టణ ప్రణాళిక అధికారి రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ విష్ణునాగ్ విజయ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సూర్య కుమారి, టిబి సూపర్‌వైజర్ మస్తానయ్య, అధ్యాపకులు, విద్యార్థులు, ఎస్ఎన్ తాండా గ్రామ సర్పంచ్, కార్యదర్శి, విద్యార్థులు, గ్రామస్తులు తదిరులు పాల్గొన్నారు.

డాదికి 15 శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా

# స్వర్ణాంధ్ర విజన్ ప్రణాళిక : నీరబ్‌కుమార్‌ప్రసాద్

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ 2047లో భాగంగా అభివద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించి నవంబరు 1వ తేదీన ఆవిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరుబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ రూప కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు వివిధ శాఖాధిపతులు,కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదికి 15శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా స్వర్ణాంధ్ర ఏ2047 విజన్





ప్రణాళికను రూపొందిస్తున్నట్టు తెలిపారు. ఐదేళ్ళ కాలానికి జిల్లా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ లను ఆదేశించారు. ఐదేళ్ళ విజన్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో ఎంపి, ఎంఎల్ఏ, ఎంఎల్సి తదితర ప్రజా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని సిఎస్ ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ జిల్లాలో వంద రోజులు, ఏడాది, ఐదేళ్ల ప్రణాళికలను రూపొందించడం జరుగుతోందని వివరించారు.. ఇందుకు సంబంధించి జిల్లా స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు ను గ్రోత్ ఇంజన్ గా ప్రణాళికలో పొందుపరచడం జరిగింద న్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

## జన్మదిన వేడుకలు



కొత్తపల్లిలో కేక్ కట్ చేస్తున్న బైరెడ్డి అభిమానులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నాయకులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీసుస్టేషన్‌కు సమీపంలో డా. అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్‌ను బైరెడ్డి వర్గీయులు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు. మాజీ సింగిల్ విండో చైర్మెన్ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగన్న, శ్రీనివాస నాయక్, శంకర్‌రావు, వెంకటేశ్వర్లు, పుల్లయ్య గౌడ్‌లు పాల్గొన్నారు.

**కొలనుభారతిలో బైరెడ్డి వ ర్గీయులు పూజలు**

మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని టీడీపీ మండల నాయకులు శివారెడ్డి ఆధ్వర్యంలో కొలనుభారతి పుణ్యక్షేత్రంలో సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సప్త శివాలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కొలనుభారతి ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణ , చైర్మెన్ వెంకట నాయుడు, పుల్లారెడ్డి, మహబూబ్ బాష, జగదీష్‌లు పాల్గొన్నారు.

## లోన్ యాప్‌లను అరికట్టండి

**- జిల్లా ఎస్పీకి ముస్లిం జేఏసి వినతి**

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజల జీవితాలను నాశనం చేసి వారి కుటుంబాలను రోడ్డున పడేస్తున్న లోన్ యాప్‌లు, సైబర్ నేరాలను అరికట్టాలని నంద్యాల ముస్లిం జేఏసి నాయకులు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాకు వినతిపత్రం అందించారు. ముస్లిం జేఏసీ గౌరవాధ్యక్షులు ఎస్ఎండి అబులైస్, అబ్దుల్ సమద్‌లు గురువారం జిల్లా ఎస్పీకి కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంగళవారం నంద్యాల పట్టణంలోని సలీంనగర్ నివాసి ప్రభుత్వ ఉపాధ్యాయుడైన ఖలీల్ ఆత్మహత్య విచారకరమని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో తక్కువ వడ్డీకి రుణాలు, అధిక మొత్తంలో లాభాలు అంటూ పలు యాప్ ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నాయన్నారు. ఒక్కసారి ఈ ఉచ్చులో పడితే బయటకు రావడం చాలా కష్టమన్నారు. బ్లాక్‌మెయిల్ చేస్తూ ఉన్నదంతా దోచుకుని ప్రజలను రోడ్డున పడేస్తున్న సైబర్ నేరగాళ్ళ ఆటకట్టించాలన్నారు. సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆత్మహత్యకు పాల్పడ్డ ఉపాధ్యాయుడు ఖలీల్ కేసును సైబర్ క్రైం శాఖకు అప్పగించి కేసు నమోదు చేశామన్నారు. లోన్‌యాప్ వలలో చిక్కుకున్న వారు 1930సైబర్ క్రైం హెల్ప్‌లైన్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఎవరు ఆత్మహత్యలకు పాల్పడవద్దని జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తుందన్నారు.

## నాణ్యతతో భోజనం తయారు చేయాలి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాల్వబుగ్గ ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని నాణ్యతతో తయారు చేయాలని మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ ఓంకార్ యాదవ్ అన్నారు. గురువారం ఏపీ ఆర్ ఎస్ పాఠశాల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పాఠశాల వంట మాస్టర్ లకు మధ్యాహ్నం భోజన నిర్వాహకులకు మూడవరోజు చింతపండు పులిహోర సాంబార్ బాతు తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి సందర్శించి మిడ్ డే మీల్స్ మెనూ నిర్వహణపై వారికి తగు సూచనలు చేశారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని ఈఓఆర్డి సుబ్బరాయుడు అన్నారు. స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో సచివాలయం దగ్గర ప్రతిజ్ఞ చేయించారు. వారు మాట్లాడుతూ విచ్చలవిడిగా చెట్లను నరకడం వల్ల కాలుష్యం పెరిగిపోయిందని ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి పచ్చదనం ఉండేటట్లు చూడాలన్నారు. అనంతరం గ్రామంలో పారిశుధ్య పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

**విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రికి**

## రూ.33,50,000 చెక్కులు అందజేత : గౌరుచరిత



**కల్లూరు మేజర్ న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం కోసం పాణ్యం నియోజకవర్గం వర్గం నుండి సేకరించిన నేపథ్యంలో గురువారం విజయవాడ సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి వరద బాధితుల సహాయార్థం రూ.33,50,000 చెక్కును పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అందజేశారు.అనంతరం హోం మంత్రి వంగలపూడి అనితని మర్యాద పూర్వకంగా కలిసి పాణ్యం నియోజకవర్గంలోని పలు అంశాలపై గౌరు చరిత రెడ్డి చర్చించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్,యువనాయకులు రాయపు యశ్వంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతం కోసం కృషి చేద్దాం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొలంకి రామస్వామి**



**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొలంకి రామస్వామి పిలుపునిచ్చారు. గురువారం ఆయన జన్మదిన సందర్భంగా వెంకటరమణ కాలనీలోని 45 వార్డు ఇంచార్జ్ మధు గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా పొలంకి రామస్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. పార్టీ కార్యకర్తలుగా బిజెపి బలోపేతం కోసం అందరం కలిసికట్టుగా పని చేద్దామని కోరారు. సభ్యత్వ నమోదును నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇన్చార్జి అంకాల్ రెడ్డి, నాయకులు సూర్య కుమార్, భగత్, హవిలాన్ బాబు, శేఖర్, విజయ్, నవీన్, హరి, యువమోర్చా నాయకులు ప్రసాద్, నేతాజీ యూత్ సభ్యులు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హైవే పరిహారం కోసం

# క్లైమ్ చేసుకోండి

**బండిఆత్మకూరు ఎమ్మార్వో ధోని ఆల్ఫ్రెడ్**

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** కల్వకుర్తి నంద్యాల జాతీయ రహదారి 167కె నిర్మాణంలో భూములు కోల్పోయి పత్రాలు అందజేయని రైతులు రెవెన్యూ సిబ్బంది దగ్గర క్లైమ్ చేసుకోవాలని బండి ఆత్మకూరు ఎమ్మార్వో ధోని ఆల్ఫ్రెడ్ తెలిపారు. గురువారం ఆయన మండలంలోని పార్నపల్లె గ్రామంలో రైతులతో నేరుగా వెళ్లి మాట్లాడారు. 167కె జాతీయ రహదారి ఏర్పాటులో భూములు, ఇళ్లు కోల్పోయి నష్టపోతున్న రైతులు,ప్రజలు క్లైమ్ చేసుకోవాలని కోరారు. పార్నపల్లి గ్రామంలో 30 మందికి పైగా రైతులు క్లైమ్ చేసుకోలేదని ఎమ్మార్వో తెలిపారు. జాతీయ రహదారి ఏర్పాటులో భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం అందజేసే నష్టపరిహారం సరిపోదని కొందరు రైతులు ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లారు. కొందరి భూములు ఆన్లైన్ నందు మెట్ట భూములుగా ఉండడంతో తక్కువ నష్టపరిహారం అందుతుందని పేర్కొన్నారు. మరికొందరు



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మార్వో ఆల్ఫ్రెడ్

తమ ఇళ్లకు సంబంధించిన పత్రాలు తమవద్ద లేవని ఎమ్మార్వో మరో దృష్టికి తీసుకెళ్లారు. అందుకు స్పందించిన ఎమ్మార్వో ఆల్ఫ్రెడ్ గ్రామ వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో పత్రాలు లేని ఇళ్లకు దిశలతో సహా పంచనామ నిర్వహించి పత్రాలను అందజేస్తామని తెలిపారు. పార్నపల్లి రైతులు సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి నివేదికలు తయారుచేసి పంపిస్తామని ఎమ్మార్వో ఆల్ఫ్రెడ్ తెలిపారు. జాతీయ రహదారి ఏర్పాటులో మండలంలో ఇప్పటికే దాదాపు 109 ఎకరాలను సేకరించారు. సేకరించిన భూములకు సబ్ డివిజన్లో ఏర్పాటుచేసి సంబంధిత రైతులకు అందజేసిన విషయం విధితమే.

ఎల్లార్తి శేక్షావలి, షాషావలి తాతలను దర్శించుకున్న

## పత్తికొండ ఎమ్మెల్యే

**ఉరుసు మహోత్సవాల పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మెల్యే శ్యాంబాబు**



ఉరుసు మహోత్సవాల పోస్టర్లను విడుదల చేస్తున్న శ్యాంబాబు, నాయకులు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో కొలువైన హజరత్ శేక్షావలి హజరత్ షాషావలి తాతలను గురవారం పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు దర్శించుకున్నారు. రెండు దర్గాలో తాతలకు ప్రత్యేకంగా పూజలు చెయించారు.ఈ నెల 29 నుండి జరిగే తాతల ఉరసు మహోత్సవాల పోస్టర్లను ఆయన చేతుల మిదగా విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లడుతు తాతలు ఎంతో మహిమ కలిగిన వారని తాతల ఆశీర్వాదం భక్తులపై అండాలని ఉరసు ఉత్సవాలను భక్తులు ఘనాంగా నిర్వహించాలన్నారు. ఉత్సవాలకు ఆంధ్రా, తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు వస్తారని భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని నిర్వహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, మహేశ్, మహమ్మద్ ఇతరులు పాల్గొన్నారు.

# రావూస్  విద్యార్థులకు జీవితబీమా పై అవగాహహన సదస్సు..



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో సీఈఓ తిరుమలరెడ్డి అధ్యక్షతన డిగ్రీ బికామ్ చదువుతున్న ఫస్ట్, సెకండ్, థర్డ్ ఇయర్ విద్యార్థులకు జీవిత బీమాపై ( ఎల్ఐసి ) అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా ఎమ్మిగనూరు జీవిత బీమా అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్ యు. సంతోష్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ 1956 సెప్టెంబర్1న భారత ప్రభుత్వం స్థాపించిందని, మన భారతదేశంలో లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు సుమారు 24 ఉన్నాయన్నారు. ఇందులో ప్రభుత్వ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఒక ఎల్ఐసి, మిగిలన 23తదితర ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలు అని, అంతేగాక లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలేవనగా ఎండోమెంట్, మనీ బ్యాంక్ పాలసీ, చిల్డ్రన్స్ లైఫ్ ఇన్సూరెన్స్, యూనిట్ లింక్డ్ పాలసీ, ఓల్ లైఫ్ పాలసీ,టర్మ్ పాలసీ మొదలైనవన్నీ ఐఆర్డిఏ క్రింద అనుబంధంగా ఉంటాయని విద్యార్థులకు తెలియజేశారు. ఈ జీవిత బీమా సంస్థలో విద్యార్థులకు నైపుణ్యాన్ని బట్టి మరెన్నో ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని, మొదట ఏజెంటు ఉద్యోగం ద్వారా ప్రారంభమై ఏవో,డివో, ఏబియమ్, బియమ్ వరకు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి మాట్లాడుతూ జీవిత బీమా మన కుటుంబ బంగారు భవిష్యత్తుకు ఆసరాని ప్రతి కామర్స్ విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ టెక్నికల్ స్కిల్స్, వృద్ధిపరుచుకొని ముందుకు అడుగులు వేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎల్ఐసి అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ పరమేశ్వర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, బికాంహెచ్ఓడి విజయ్ కుమార్, కామర్స్ అధ్యాపకులు వీరేష్లతో పాటు వెంకటేశ్వర్లు, గోరంట్ల, రామకృష్ణ, నందిని, పాల్ రాజ్ తదితర అధ్యాపక బృందం కామర్స్ కోర్స్ డిగ్రీ చదివే విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపైనే మురుగునీరు.. ఎక్కడా కానరాని శుభ్రత..


బస్టాండ్ ఆవరణంలో నిలిచిన మురుగునీరు

**మిడుతూరు,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మిడుతూరు బస్టాండ్ కూడలి లో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారయ్యిందని గ్రామ ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు, ఇళ్లలో నుంచి మురుగునీరు మరియు వృధా నీరుతో కాలువలు అపరిశుభ్రంగా ఉండడంతో నీరు రోడ్డుపైకి రావడంతో బస్టాండ్లోని ప్రయాణికులు, దుకాణందారులు,స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు ప్రజలు అవస్థలు అంతా ఇంతా, కాదని, పారిశుధ్యం పై పలుమార్లు ఫిర్యాదు చేసిన నేను చేసేది ఇంతే అని అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ఆవరణలో ప్రధాన కాలువలు ఉన్నప్పటికీ పక్కనే ఉన్న దుకాణం దారులు ఆక్రమించుకోవడంపై కాలువలో చెత్త పేరుకుపోయి రోడ్డు పైకి నీరు మురుగునీరు రావడంతో అక్కడే ఉన్న తోపుడుబండ్లపై ఉన్న తినుబండారాలను భుజిస్తూ రోగాల బారిన పడుతున్నారని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. అక్కడే కాకుండా జంగిల్ సాహెబ్, గకురువపేట, చాకలి వీధిలలో నీరు సిమెంట్ రోడ్డు పైనే నిలిచి ఉండడం వల్ల విషజ్వరాలు అంటువ్యాధులు ప్రబలుతున్నాయని అధికారులుకు పారిశుధ్యం పై పలుమార్లు చెప్పిన పరిసరాలు ఆపరిశుభ్రంగా ఉన్నాయని చెప్పిన పట్టించుకోవడంలేదని, ఈ దుస్థితి నాయకుల తప్పిదమా.. అధికారుల తప్పిదమా అంటూ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మండల అభివృద్ధి అధికారి వివరణ అడగగా ప్రజలకు పలుమార్లు నోటీసులు ఇచ్చిన మార్పు లేదని వారిపై కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తామని అన్నారు.

**శాశ్వత పరిష్కారం చూపించండి..పూల మౌలాలి :** మండల కేంద్రంలోని మిడ్తూర్ బస్టాండ్ ఆవరణలో ఇళ్ల నుంచి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తునాయి. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను,మరియు ప్రజాప్రతినిధులు సమస్యపరిష్కరించాలని కోరారు ,ప్రధాన కాలువలోకి ప్రవహించే మురికి నీరు అడ్డుగా ఉన్న షాప్ లను తొలగించి శాశ్వత పరిష్కారంచూపి పారిశుద్ధ్యం పై శ్రద్ధ వహించాలని ప్రజలను రోగాల బారిన పడకుండా చుడాలని కోరారు.

# విద్యార్థులు లక్ష్యం దిశగా అడుగులు వేయాలి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** విద్యార్థులు లక్ష్యందిశగా అడుగులువేయాలని బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. గురువారంనాడు బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.సి రాజారెడ్డి హాజరయ్యారు. వారిని ప్రిన్సిపల్ రాజికా ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు రాజారెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా బి.సి రాజారెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించడం మంచి సాంప్రదాయం అన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ స్నేహపూర్వక వాతావరణంలో అందరూ కలిసిమెలిసి తమ అభిప్రాయాలను పంచుకొని వేదికల ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ చాలా కీలకమైందని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తమ


రాజారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. చాలా మందికి ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మంచి విద్యను బోధించరు అనే చిన్నపాటి ఆపోహ ఉందని దాన్ని విడనాడాలన్నారు. ప్రవేటు పాఠశాలల్లో నిర్భంధ వాతావరణంలో విద్యను బోధిస్తారని ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే స్వచ్ఛమైన వాతావరణంలో విద్యను నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సెల్ ఫోన్లకు బానిసలు అవుతుండటం బాధాకరమని వాటికి దూరంగా ఉండాలన్నారు. మానవ మేధస్సుకంటే టెక్నాలజీ గొప్పది కాదని ప్రతి ఒక్కరూ మెదడుకు పదును పెట్టాలన్నారు. విద్యార్థి జీవితంలో ఎంజాయ్మెంట్ ఒక భాగం మాత్రమే కావాలని జీవితం అల్లరిపాలు చేసే ఆనందం అవసరం లేదన్నారు. తమ ప్రతిభను గుర్తించుకొని అందుకునుగుణంగా మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. బనగానపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల తీసుకొచ్చిన కీ.శే. లాయర్ కాట్రెడ్డి మద్దిలేటి రెడ్డి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. ఆయన చిత్రపటాన్ని కళాశాలలో ఉంచాలని బి.సి రాజారెడ్డి కోరారు. తమ సోదరుడు మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఇదే కళాశాలలో విద్యను అభ్యశించి ఉన్నత స్థానానికి చేరుకున్నారన్నారు. కళాశాలలో సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి కళాశాలను అభివృద్ధి చేస్తాం అన్నారు.అధ్యాపక బృందం రాజారెడ్డిని సత్కరించారు. నంద్యాల జిల్లా డి.ఐ. ఈ.ఓ సునీత, సి.ఐ మంజునాథ రెడ్డి, టీడీపీ వాణిజ్య విభాగం జిల్లా అద్యక్షుడు టంగుటూ రు శీనయ్య, మల్లా రెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీర్ల పండుగను ప్రశాంతంగా జరుపుకోండి ..డిఎస్పి

**పాములపాడు మేజర్ న్యూస్ :** పీర్లపండగ వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ సూచించారు. గురువారం ఆయన వాడల గ్రామంలో జరుగుతున్న పీర్ల పండుగ నిర్వాహకులతోసమావేశం నిర్వహించి మాట్లా డారు. పీర్ల పండుగను ప్రశాంత వాతావరణం లో నిర్వహించాలన్నారు. రాజకీయ కక్షలను దృష్టిలో ఉంచుకొని గొడవలకు దిగడం వంటివి జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో సీఐ సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేననని తెలిపారు. పీర్ల వేడుకను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఎస్ఐ సురేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# 23న రాష్ట్రస్థాయి ఒంగోలు ఎద్దుల పోటీలు



**గోనెగండ్ల ,మేజర్న్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన శ్రీ చింతలా ముని, నల్లారెడ్డి స్వాముల వారి దశిమి సంద ర్భంగా ఈనెల 23, 24 తేదీల్లో గోనెగండ్ల ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఒంగోలు ఎద్దుల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రాక్టర్స్ యూనియన్ నాయకులు తెలిపారు.ఈ మేరకు బుధవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో కరపత్రాలను విడుదల చేశారు. 23న ఆరుపళ్ల సైజు ఎద్దుల పోటీలు ఉంటా యని, విజేతలకు వరుసగా రూ.40వేలు,రూ.30వేలు,రూ.20వేలు, రూ.5వేలు. రూ.3వేలు బహుమతు రూ.10వేలు, మన్నారు. అలాగే 24న న్యూ క్యాటగిరీ ఎద్దుల బల ప్రదర్శన పోటీలు ఉంటాయని, విజేతలకు రూ.50వేలు, రూ.40వేలు, రూ. 30, రూ.20వేలు, 10వేలు, రూ.5 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆరుపళ్ల సైజు రూ.600, న్యూ క్యాటగిరీ రూ.700 ఎంట్రీ ఫీజు చెల్లించాలన్నారు. 8247489945, 99491 51807, 85220 14358 నంబర్లను సంప్రదించాలన్నారు.

# ఘనంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్రెడ్డి జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.టిడిపి నాయకులు కురువ రమేష్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నాయకులు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు.ఈ కార్యక్రమంలోబాలేశ్వర్ రెడ్డి,వెంకటేశ్వర్లు, సురేష్, పీరయ్య ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా  భూమా కిషోర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు


కిషోర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ తాలూకా వైసిపి నాయకులు భూమాకు కిషోర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను గురువారం ఆయన కార్యాలయంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా భూమా కిషోర్ రెడ్డి తల్లి శివ లక్ష్మమ్మ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అంబటి మహేశ్వర్ రెడ్డి, సర్వాయిపల్లి రాజా, నాగిరెడ్డి పల్లె శంకర్రెడ్డి, మోహన్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, బాచ్చాపురం ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో కంటి పరీక్షలు

**గడివేముల ,మేజర్ న్యూస్ :** మండలంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం నాడు అందత్వ నివారణలో భాగంగా కంటి వైద్యులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివి విద్యార్థి విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలలో 15 మంది విద్యార్థిని విద్యార్థులకు కంటి లోపాలను గుర్తించి వారికి కంటి అద్దాలు ఇవ్వడానికి సిఫారసు చేసినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశాభి, విజయ్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు, పాఠశాలలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్య సిబ్బందికి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శైలజ కృతజ్ఞతలు తెలిపారు.



# బాలప్పతోటపై క్రయవిక్రయాలు జరుపవచ్చు

**– అసత్య ఆరోపణలు పనులు పట్టించుకోవద్దు**


మాట్లాడుతున్న భూమి హక్కుదారులు

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగి రైల్వేగేట్ సమీపంలో ఉన్న బాలప్పతోట క్రయవిక్రయాలు జరుపవచ్చని భూమి హక్కుదారులు సుమంతరావు కోడలు రమాదేవి, ఫిరియత్ సాహన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలప్పతోట భూమిపై వసంతరావు అనే వ్యక్తి అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారు ఆరోపించారు. డ్యాకుమెంట్ నెంబర్ 3203/2020లో కోసిగి ఆఫీసు కార్యాలయంలో రిజిస్ట్రర్ చేసుకునేందుకు కోర్టుద్వారా సర్వహక్కులు పొందామన్నారు. దీనిపై వసంతరావు అనే వ్యక్తి మాకు వ్యతిరేకంగా ఆదోని కోర్డుకు వెళ్ళారన్నారు. వసంతరావు వాదనను కొట్టివేయడం వల్ల ఆస్థిపై క్రయవిక్రాయలు జరుపుతున్నామన్నారు. కోసిగి పరిధిలో వసంతరావు చేస్తున్న ఆరోపణలు పట్టించుకోవద్దని భూములు కొన్నవారు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వారు సూచించారు. కావున ఎవరైన అసత్య ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 22 నుంచి దశమి ఉత్సవాలు

- ముస్తాబైన చింతలాముని, నల్లారెడ్డి స్వాములు



చింతలాముని, నల్లారెడ్డి స్వాముల దేవాలయం



చింతలాముని స్వామి, నల్లారెడ్డి స్వామి

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** గోనెగండ్లలో వెలసిన భక్తుల పాలిట కొంగు బంగారంగా పేరొం దిన శ్రీశ్రీ ఆది చింతలాముని రంగడు, నల్లారెడ్డి స్వాముల దశమి మహోత్సవాలు ఈ నెల 22వ తేది నుంచి ప్రారంభం కానున్నాయి. 22వ తేదీ ఆదివారం రాత్రి 2 గంటలకు స్వామివారి పల్లకి సేవతో ప్రారంభం అవుతుంది. 23వ తేదీ సోమవారం దశమి మహోత్సవం, 24వ తేదీ మంగళవారం సాంస్కృతిక కార్యక్రమాలు, 25వ తేదీ బుధవారం పారువేట ఉత్సవం కనుల పండువగా సాగుతాయి. 26వ తేదీ గురువారం స్వాముల వారి ఆరాధన ఉత్సవాలతో దశమి ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ దశమి ఉత్సవాలకు రాష్ట్ర ప్రజలతోపాటు, తెలంగాణ, తమిళనాడు, మహరాష్ట్ర, కర్నాటక ప్రాంతల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివస్తారు. ఈ మేరకు ఆలయ కమిటీ నిర్వహకులు సర్వం సిద్ధం చేశారు.

## ఎమ్మిగనూరు డీఎస్పీగా ఉపేంద్ర బాబు బాధ్యతల స్వీకరణ



డీఎస్పీ ఉపేంద్ర బాబు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు నూతన డీఎస్పీగా ఎం.ఉపేంద్రబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా పోలీసుసిబ్బందిడీఎస్పీకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. పట్టణ సీఐ సుదర్శన్ రెడ్డి, కోసిగి సీఐ మంజునాథ్, కౌతాళం సీఐ అశోక్ కుమార్, పట్టణ ఎస్సై డాక్టర్ నాయక్, రూరల్ ఎస్సై శ్రీనివాసులు, నందవరం ఎస్సై శ్రీనివాసులు, మాధవరం ఎస్సై విజయ్ కుమార్, మంత్రాలయం ఎస్సై, పరమేష్ నాయక్, పెద్దకడబురు ఎస్సై నిరంజన్ రెడ్డి, కోసిగి ఎస్సై చంద్రమోహన్, ఎఎస్సై అంజాద్,తదితర పోలీస్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిశారు.

# ప్రజలు భాగస్వాములు కావాలి



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావలని ఎంపీడీఓ మహబూబ్ దౌలా పిలుపునిచ్చారు. చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో స్వచ్చతా హి సేవా ప్రతిజ్ఞ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సం దర్భంగా గాందీజీ కలలు కన్న స్వచ్ఛా భారత్ ఏర్పాటు కు కృషి చేస్తామని,గ్రామ గ్రామానికి స్వచ్ఛా ఆంధ్ర మిషన్, తద్వారా స్వచ్ఛా భారత్ మిషన్ కోసం ప్రచారం చేస్తానని, అంతేకాకుండా పరిసరాలు అపరిశుభ్రమం చేయని ఇతరులను ఆపరిశుభ్రం చేయనివ్వ నని ప్రతిజ్ఞ చేసారు. కార్యక్రమంలో సర్పంచ్ తులసమ్మ,ఈఓఆర్డి, ఇన్‌చార్జ్ ఈఓ తాహీర్ హుసేన్,మండల పరిషత్ కార్యాలయ,గ్రామ పంచాయితీ, ఉపాధి హామి,సచివాలయల సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్రి ల్యాబ్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-ఆళ్లగడ్డ వ్యవసాయ శాఖ ఏడిఏ రాంమోహన్ రెడ్డి



**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డలోని అగ్రి ల్యాబ్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లగడ్డ వ్యవసాయ శాఖ ఏడిఏ రాంమోహన్ రెడ్డి సూచించారు. గురువారం ఆళ్లగడ్డ అగ్రి ల్యాబ్ లో పరీక్షల నిమిత్తం సేకరించిన యూరియా డిఏపి తదితర 125 కిలోల ఎరువులను గురువారం వేలం వేయగా రైతులు పోటాపోటీగా వేలంపాటలో పాల్గొనగా కృష్ణ యాదవ్ రూ.1,350 అధిక పాట పాడి ఎరువులను దక్కించుకున్నారు. ఆళ్లగడ్డ వ్యవసాయ శాఖ ఏడి ఏ రాంమోహన్ రెడ్డి,నంద్యాల కు చెందిన కళ్యాణ్ రావు, ఆళ్లగడ్డ అగ్రి ల్యాబ్ అధికారి నాగేంద్రప్రసాద్, ఏ ఈ ఓ నరసింహ, రేవతి లు వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు అందుబాటులో ఉన్న అగ్రి ల్యాబ్ సేవలను సద్వినియోగం చేసుకొని కల్తీ లేని ఎరువులు క్రిమిసంహారక మందులు వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. అలాగే విత్తనాలు మట్టి నమూనాలను ల్యాబ్ లో పరీక్షించి ఫలితాలు తెలియజేస్తారన్నారు. మూడు సంవత్సరాల పాటు పరీక్షల నిమిత్తం సేకరించిన ఎరువులను వేలం వేయడం జరిగిందన్నారు. వేలంపాటలో పాల్గొనేందుకు రైతులు ఉత్సాహం చూపడం పట్ల ఏ డి ఏ హర్షం వ్యక్తం చేశారు. అగ్రి ల్యాబ్ అధికారి నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పరీక్షల నిమిత్తం సేకరించిన ఎరువులను మాత్రమే వేలంవేస్తామన్నారు. 400 గ్రాములు ఎరువుల సేకరించగా కేవలం 100 గ్రాములు మాత్రమే వినియోగిస్తామన్నారు. క్రిమిసంహారక మందులు ఇతర వాటిని గోయి తవ్వి మట్టి వేస్తామన్నారు. పరీక్ష నిమిత్తం సేకరించిన ఎరువులలో మిగిలిన వాటిని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారుల సమక్షంలో 35 కిలోల యూరియా, 830 గ్రాముల అమ్మోనియం సల్ఫేట్, 10 కిలోల సూపర్ ఫాస్ఫేట్, 13 కిలోలసింగల్ సూపర్ పాస్పేట్ గుళికలు,22 కిలోల డిఏపి, తదితరు ఎరువులను వేలంపాట నిర్వహించి అధిక పాట పాడిన వారికి అందజేశామన్నారు. ల్యాబ్ లో నిల్వ ఉంచడంతో ఎరువులు నాణ్యతకు ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టత ఇచ్చారు. రైతులు ఎరువులు, విత్తనాలు ఆళ్లగడ్డ అగ్రి ల్యాబ్ లో పరీక్షలు నిర్వహించుకునే అవకాశం చేసుకోవాలని నాగేంద్ర ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ సింగిల్ విండో మాజీ సీఈవో వెంకటసుబ్బయ్య, బండారు శ్రీరాములు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యవసరాలు తరలింపు..

లారీని సరుకులను తరలించిన మల్లెల గ్రూప్స్





విజయవాడకు లారీని తరలిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితులకు ప్రతి ఒక్కరు అండగా నిలుస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగానే ఎమ్మిగనూరు పట్టణంలోని మల్లెల గ్రూప్స్ అధినేత మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి సహాయార్థ స్టాల్‌నుఏర్పాటు చేశారు. పట్టణప్రజలు,వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు తదితరులు వరద బాధితులకు తమవంతుగా నిత్యవసర సరుకులతో పాటు ఇతర సామాగ్రిని, నగదును అందజేశారు. దాదాపు 8 లక్షల విలువ చేసే సరుకులను మల్లెల గ్రూప్స్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల ప్రాంతానికి తరలించే వాహనాన్ని ముఖ్య అతిధిగా మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్ పాల్గొని లారీని జెండా ఊపి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రాంతం నుండి వరద బాధితులకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మల్లెలఆల్‌ఫ్రెడ్ సేవలు అభినందనీయం అని, కరోనా సమయంలో కుడా అనేక సేవలు చేశారని కొనియాడారు. ప్రజలకు ఉపయోగపడే సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. మనం చేసే సేవల వల్ల పేదలకు ఏదో ఒక రకంగా ఆసరాగా ఉంటుందని తెలిపారు. వరద బాధితులకు అందించిన వాటన్నిటిని మల్లెల గ్రూప్స్ బాధితులకు చేరే విధంగా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు గిరి, మల్లెల గ్రూప్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీస్త్రీలలో రక్తహీనత తగ్గించాలి- సచివాలయం సిబ్బంది

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కంబదహల్ గ్రామములో గురువారం మూడవ అంగన్వాడీ సెంటర్లో టెక్‌హెూం రేషన్ పోషణ అభియాన్ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొని గర్భిణీ స్త్రీలకు బాలితలు రక్త హీనతతో బాధపడుతూ ప్రసవ సమయంలో అనేక ఆరోగ్య సమస్యలనుఎదుకుంటున్నారు. అందుకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషక పదార్థాలు రాగిపిండి, పల్లి చిక్కి, పాలు, బెల్లం, అటుకులు, ఖర్జూర, కందిపప్పు, నూనె, ఫ్రోటిఫెయిడ్ రైస్ వంటి పోషకాలు అధికంగా వుండే సరుకులను వారికి అందించి రక్త హీనత తగ్గించవచ్చు అని తెలిపారు. మహిళా పోలీసు సుమలత మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రాలు అందించే సరుకులు తప్పినిసరిగా తీసుకోవాలని సూచించారు. అలాగే ఐదు సంవత్సరాల లోపు బాల బాలికలను అంగన్వాడీ సెంటర్ లో తప్పక చదివించాలని సూచించారు. అంగన్వాడీ టీచర్ బి. లక్ష్మీదేవి, హెల్పర్ పద్మమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పాల్గొన్నారు.

# చంద్రన్న మహత్తర పథకం అన్న క్యాంటీన్లను దేశవ్యాప్తం చేయాలి

- అప్పటి సీఎం జగన్ అన్న క్యాంటీన్లను మూసేసి పేదల పొట్ట కొట్టారు
- చంద్రబాబు అన్న క్యాంటీన్ల ద్వారా మళ్లీ రాష్ట్రంలో పేదోడికి పట్టెడన్నం దొరుకుతుంది
- టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు వ్యాఖ్యలు
- ఆదోనిలో అట్టహాసంగా పునఃప్రారంభమైన మూడు అన్న క్యాంటీన్లు



పేదలు, కార్యకర్తలతో కలిసి భోంచేస్తున్న ఉమాపతి నాయుడు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ మహత్తర పథకాన్ని భారతదేశవ్యాప్తంగా అమలు చేయాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబులకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు విజ్ఞప్తి చేశారు. ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు.. గురువారం ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు పెద్ద ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్ కు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలహారం వేసి నివాళులర్పించారు. అక్కడినుంచి మాతా స్త్రీ శిశు ఆసుపత్రి దగ్గర ఉన్నటువంటి అన్న క్యాంటీన్ వద్దకు భారీగా హాజరైన కార్యకర్తలతో చేరుకున్నారు. అనంతరం టిడిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మి సలీంలతో కలిసి ఉమాపతినాయుడు అన్న క్యాంటీన్‌ని మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అనుపమ, ఒకటో వార్డు కౌన్సిలర్ పార్వతి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆ తర్వాత క్యాంటీన్లలోకి వచ్చిన వారికి వారు భోజనం వడ్డించారు. అందరితో మాట్లాడి ఆహార నాణ్యత, రుచి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి అన్న క్యాంటీన్లను మూసివేసి పేద ప్రజల పొట్ట కొట్టారని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల ఆకలి తీర్చేందుకు రాష్ట్రంలో తిరిగి అన్న క్యాంటీన్ల పథకానికి సీఎం చంద్రబాబు ప్రాణం పోశారన్నారు. పేద ప్రజలకు కేవలం రూ. 5లకే నాణ్యమైన రుచికరమైన భోజనం అందించడం కోసమే అన్న క్యాంటీన్లను కూటమి ప్రభుత్వం మళ్లీ పునఃప్రారంభించిందని స్పష్టం చేశారు. మూడు అన్న క్యాంటీన్ల ద్వారా ఆదోనిలోని పేదోడికి మళ్లీ పట్టెడన్నం లభిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఉమాపతి నాయుడు తెలిపారు. అనంతరం పట్టణంలోని మరో రెండు అన్న క్యాంటీన్లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు మారుతినాయుడు, రామస్వామి, బుద్ధారెడ్డి, రంగస్వామి నాయుడు, తిమ్మప్ప, వెంకటేష్ చౌదరి, శ్రీనివాస్ ఆచారి, మల్లిఖార్జున, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, జయరాం, వీరేష్, గోనబావి గోపాల్, అంజినమ్మ, సజ్జాద్ హుస్సేన్ టిడిపి కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్దఎత్తున తరలి వచ్చారు. అదేవిధంగా మరోచోట ఆదోని నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్ప ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ని మున్సిపల్ కమీషనర్ ప్రారంభించారు. అనంతరం మల్లప్ప ప్రజలకు భోజనం వడ్డించడంతోపాటు రుచి, నాణ్యత గురించి ఆరా తీశారు. అలాగే పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి మూడవ అన్న క్యాంటీన్‌ని బీజేపీ నాయకులు విట్టా రమేష్, నాగరాజు, టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మల ఆధ్వర్యంలో అధికారులు ప్రారంభించారు. పేదలకు భోజనం వడ్డించి వారితో కాసేపు ముచ్చటించారు. ఆదోనిలో మూడు చోట్లా వేర్వేరు అన్న క్యాంటీన్లను కూటమి నాయకులు అధికారులతో విడివిడిగా ప్రారంభించారు. అన్న క్యాంటీన్లు తిరిగి తెరుచుకోవడంతో ఆదోని ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.



అన్న క్యాంటీన్ వద్ద ప్రజలు, టిడిపి శ్రేణుల కోలాహలం

# కాణిపాక వరసిద్ధి వినాయకుడికి పట్టు వస్త్రాలు



మహానంది క్షేత్రం నుంచి వచ్చిన పట్టు వస్త్రాలకు స్వాగతం పలుకుతున్న దృశ్యం



మహానంది క్షేత్రం నుంచి వచ్చిన పట్టు వస్త్రాలకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రం నుంచి కాణిపాక వరసిద్ధి వినాయకుడికి సాంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాలను తీసుకొని వెళ్లారు. గురువారం ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి దంపతులచే వేదపండితులు శాస్త్రోక్తంగా ఆలయంలో పూజలు నిర్వహించి ఉత్సవంగా తీసుకెళ్ళారు. కాణిపాక క్షేత్రానికి చేరుకున్న మహానందీశ్వరుని పట్టు వస్త్రాలకు అక్కడ ఆలయ ఈవో గురు ప్రసాద్, వేదపండితులు సుబ్బారావు స్వామిలు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా కాణిపాకంలో జరిగే బ్రహ్మోత్సవాలలో స్వామి కళ్యాణోత్సవానికి ఈ పట్టు వస్త్రాలను సమర్పించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఆనవాయితీలో భాగంగా ఈ ఏడాది కూడా స్వామి వారికి పట్టు వస్త్రాలను అందజేశారు. మహానంది క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తిరుపతి, కాణిపాకం క్షేత్రాల నుంచి పట్టు వస్త్రాలను తీసుకొని వస్తారు. ఇలాంటి సాంప్రదాయంలో భాగంగానే ఈ పట్టు వస్త్రాలను అందజేశారు. వీరి వెంట ఎఇఓ మధు, వేదపండితులు రవిశంకర్ అవధాని, హనుమంతు శర్మ, ఉప ప్రధాన అర్చకులు జనార్ధన్ శర్మ, శివశంకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2.22 కోట్లు అందజేత

**మహానంది, మేజర్‌న్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం శ్రీశైలం నియోజకవర్గ ప్రజలు అందించిన సహకారంతో రూ. 2,22,70,747 లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అందజేశారు. గురువారం మంగళగిరిలోని కార్యాలయంలో ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. శ్రీశైలం నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులతో వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలసి వరద బాధితుల సహాయార్థం నియోజకవర్గ ప్రజల సహకారమని ఈ మొత్తాన్ని ఆయనకు అందజేశారు. వీరి వెంట సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, మహానంది మండల



ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా, ముఖ్య నాయకులు

నాయకులు ఉల్లి మధు, నరాల చంద్రమౌళీశ్వరరెడ్డితోపాటు ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### ఇచ్చిన హామీలు అమలు చేయడంలో

# చంద్రబాబునాయుడుకి సాటి లేరు

### టిడిపి కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి



**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మరెవరు సాటికారని, ఆయనకు ఆయనే సాటి అని టిడిపి కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల ముందు కూటమి పార్టీలు ఉమ్మడి మేనిఫెస్టోను రూపొందించి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. సామాజిక పింఛన్ల పెంపు, డీఎస్సీ నోటిఫికేషన్ జారీ, ల్యాండ్ టైటిలింగ్ రద్దు, ఉచిత ఇసుక, అన్న క్యాంటీన్ల ప్రారంభం చేశారన్నారు. అలాగే దీపావళికి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయడం జరుగుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదవాళ్ల కడుపు కొడితే చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక అన్న క్యాంటీన్లను తిరిగి పునరుద్ధరించారని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈనెల చివరి వారంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ జిల్లాకు రానున్నట్లు తెలిపారు.



రెండో విడతలో సీఎం చంద్రబాబుకు చెక్కులను అందజేస్తున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

## రెండో విడత
# సీఎంకు చెక్కులను అందజేసిన మంత్రి ఫరూక్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలో పలువురు సీఎం సహాయ నిధికి అందజేసిన చెక్కులను రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు. ఈసందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల కోసం వారిని ఆదుకోవాలని పిలుపునివ్వడంతో నంద్యాల ప్రజలు ముందుకు వచ్చి వారివంతు ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేయడం జరిగిందన్నారు. వరద బాధితులను ఆదుకోవడంలో ముందుకు వచ్చిన వారందరికీ మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు.

# కర్నూలు మార్కెట్ యార్డ్ కార్యదర్శిగా జయలక్ష్మి



**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు సెలక్షన్ గ్రేడ్ ఆర్ జయలక్ష్మిని నియమిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయ సునీత ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అనంతపురం మార్కెట్ యార్డులో విధులు నిర్వహిస్తున్న ఈమెను కర్నూలు మార్కెట్ యార్డ్ కార్యదర్శిగా బదిలీ చేశారు. ఇక్కడ ప్రస్తుత కార్యదర్శిగా ఉన్న గోవిందులు అనంతపురం కు బదిలీ చేశారు. బదిలీపై మార్కెట్ యార్డ్ కి బదిలీ అయిన జయలక్ష్మి గతంలో మార్కెట్ మార్కెట్ యార్డ్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. త్వరలో ఆమె బాధ్యతలని స్వీకరించనున్నారు.

# బైరెడ్డి ప్రజా నాయకుడు

**- సీనియర్ తెలుగుదేశం నాయకులు మల్లెల పుల్లారెడ్డి - ఆదర్శ నాయకుడు బైరెడ్డి**



**కల్లూరు మేజర్ న్యూస్ :** ప్రజా నాయకుడు... ప్రజల మనిషి టిడిపి సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అని తెదేపా సీనియర్ నాయకులు మల్లెల పుల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం స్థానిక వీకర్ సెక్షన్ కాలనీలోని వై జంక్షన్ నందు బాబరెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా అభిమానులతో భారీగా బాణ సంచాలను పేల్చారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానుల సంబరాలతో బర్డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల పుల్లారెడ్డి మాట్లాడుతూ అవగాహన రెడ్డి అధికారంలో ఉన్న లేకున్నా నిరంతరం ప్రజా సమస్యలను ఆకలింపు చేసుకొని పోరాడే నాయకుడనే ఆయన తెలిపారు. నీటి సమస్యపై, ప్రాజెక్టుల పైన ఢిల్లీ స్థాయిలో పోరాడిన ఏకైక వ్యక్తి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అని ఆయన కొనియాడారు. ప్రజా సమస్యలపై పోరాడటంలో బైరెడ్డి ఇవన్నీ చూపుని ఓ ప్రజా నాయకుడని మల్లెల పుల్లారెడ్డి తెలిపారు. తెదేపాయువ నాయకులు టెలి కమ్యూనికేషన్ సలహా కమిటీ సభ్యులు మధు మాట్లాడుతూ.. నేటి తరానికి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎంతో ఆదర్శప్రాయుడని ఆయన తెలిపారు. ఎంపీ బైరెడ్డి శబరి గారు మాలాంటి కార్యకర్తలను ఎందరినో చేరదీసి.. ఓ దారి చూపిన మహనీయురాలని మధు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సాహిల్ భాష, శ్రీను, మల్లికార్జునరెడ్డి, సత్య, శ్రీరామ్ రెడ్డి పాల్గొన్నారు.

### భారీ విరాళం అందజేసిన

# శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా

- శ్రీశైలం నియోజకవర్గం నుంచి రూ. 2,22,70,749 విరాళం
- శ్రీశైలం నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



ముఖ్యమంత్రికి చెక్కును అందజేస్తున్న శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** విజయవాడ వరద బాధితులకు శ్రీశైలం నియోజకవర్గం నుంచి భారీ విరాళాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు. గురువారం శ్రీశైలం నియోజకవర్గం టిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చంద్రబాబును కలిసి రూ. 2,22,70,749ల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించడం జరిగింది. ముందుగా శ్రీశైలం శ్రీభ్రమరాంబిక మల్లికారుజన స్వామివార్ల శేషవస్త్రం, చిత్రటాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ విజయవాడ బాధితులను ఆదుకునేందుకు మీ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని కోరడం జరిగిందన్నారు. అయితే విజయవాడ బాదితుల సంక్షేమమే ద్యేయంగా శక్తివంచనలేకుండా కృషి చేసి నియోజకవర్గం నుంచి భారీ విరాళాన్ని అందజేయడం హర్షనీయం, అభినందనీయమని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశించిన వెంటనే కాస్త సందిగ్దంలో పడినప్పటికి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరి సహకారంతో అనుకున్నదానికంటే భారీగా విరాళం అందించడం సంతోషంగా ఉందన్నారు. శ్రీశైలం శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామివార్ల ఆశీస్సులు, ప్రజల సహకారంతో భారీ విరాళం అందించానని, సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, యుగంధర్ రెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు వేణుగోపాల్, శివప్రసాద్‌రెడ్డి, టిడిపి నాయకులు కంచకర్ల గోవిందరెడ్డి, రాజారెడ్డి, అబ్దుల్లాపురం బాష, మల్లికార్జున రెడ్డి, షాబుద్దీన్, జనసేన పార్టీ నాయకులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.